నూతన సంవత్సర వేడుకలో పాల్గొన్న డీసీఎంఎస్ చైర్మన్ గొంప క్రిష్ణ

విశాలాంధ్ర-శృంగవరపుకోట (రూరల్) : పట్టణంలో నూతన సంవత్సరం సందర్భంగా విజయనగరం జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ గొంప క్రిష్ణ శృంగవరపుకోట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజలతో కలిసి నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. 2026 నూతన సంవత్సర వేడుకల్లో ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి, హాజరైన పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి పరస్పరం నూతన సంవత్సర శుభాకాంక్షలుతెలియజేశారు గ్రామాభివ ృద్ధి, ప్రజాసేవ, సంక్షేమ కార్యక్రమాలను మరింత విస్త ృతంగా అమలు చేయాలనే సంకల్పంతో కొత్త సంవత్సరానికి శుభారంభం చేశారు. ప్రజల సమస్యలను నేరుగా వినేందుకు ప్రత్యేకంగా సమయం కేటాయించి, వారి అభ్యర్థనలను స్వీకరించారు.అలాగే యువతను విద్యాభివ ృద్ధి వైపు ప్రోత్సహిస్తూ, సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. నూతన సంవత్సరం ప్రతి కుటుంబానికి ఆరోగ్యం, ఆనందం, అభివ ృద్ధి తీసుకురావాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో ఉత్సాహంగా నూతన సంవత్సర వేడుకలు

- నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా కలెక్టర్, ఎంపీ, మంత్రులకు, ఎమ్మెల్యేలకు శుభాకాంక్షలు వెల్లువ

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్

విశాలాంధ్ర-విజయనగరం: ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు గురువారం ఘనం గా జరిగాయి. రాష్ట్ర చిన్నసూక్ష్మ మధ్యతరహా పరిశ్రమలు, పేదరిక నిర్మూలన, ఎన్నారై సాధికా రతా సంబంధాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు పోటెత్తారు. స్థానిక అయ్యన్నపేట జంక్షన్ సమీపంలోని కల్యాణమండపంలో జరిగిన ఈ వేడుకల్లో మంత్రి శ్రీనివాస్ కేక్ కట్‌చేసి, అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు. మంత్రి సూచనలు మేరకు అందరూ మంత్రికి పుస్తకాలు, పెన్నులు, పూల మొక్కలతో ఆదర్శంగా శుభాకాంక్షలు చెప్పారు.

కారుణ్య, రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి సుజయ్ నాయన, ఎమ్మెల్యే బేబీనాయన లకు ఘనంగా శుభాకాంక్షలు

విశాలాంధ్ర-బొబ్బిలి: కారుణ్య ఫౌండేషన్, రోటరీ క్లబ్ సంస్థలు, ఏ పి టి ఎఫ్ సంఘం ప్రతినిధులు జె సి రాజు, సిహెచ్ జె ప్రవీణ్,జి సీహెచ్ జి శర్మ,రాజు,డేవిడ్ జె విక్టర్ శ్రీ హరి,శివకాంత్, చెంచు నాయుడు, సోమేశ్

తదితరులు మాజీ మంత్రి సుజయ్ కృష? రంగారావు, ఎమ్మెల్యే బేబీనాయన లకు పుష్పగుచ్చాలను అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేసారు.

ప్రజలంతా ఆరోగ్యంతో జీవించాలి

ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి

విశాలాంధ్ర-లక్కవరపుకోట: బిఎస్ కోట నియోజకవర్గం ప్రజలు మంచి ఆరోగ్యంతో జీవించాలని ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి దీవించారు. గురువారం మండల కేంద్రంలోని తన పార్టీ క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు లో ముఖ్యఅతిథిగా ఆమె పాల్గొని మాట్లాడుతూ నియోజకవర్గంలోని యావన్మంది ప్రజానికం ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు కలిగి సుఖ సంతోషాలతో వర్థిల్లాలని ఆమె అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ అధికారులు. అనధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొని గజమాలతో సత్కరించి ఎమ్మెల్యే కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కేబీపీ రాంప్రసాద్, కూటమి పార్టీ లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు

విశాలాంధ్ర-రాజాం : రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే, మాజీ మంత్రి కోండ్రు మురళీమోహన్ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు విజయనగరం పార్లమెంటు బీసీ అధికార ప్రతినిధి, టౌన్ క్లస్టర్ ఇన్‌ఛార్జ్ మరిపి జగన్ మోహన్, గంది గోపి తదితరులు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నూతన సంవత్సరం ఎమ్మెల్యే కి మరింత విజయాలు, ప్రజాసేవలో కొత్త ఉత్సాహం తీసుకురావాలని ఆకాంక్షించారు. అలాగే రాజాం నియోజకవర్గం అభివ ృద్ధి మరింత వేగవంతం కావాలని, ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని కోరుకున్నారు.

ప్రజలకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు

నూతన సంవత్సరం సందర్భంగా మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గ ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో ప్రతి ఇంటా ఆనందం, వెలుగులు నిండాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా రాజాం మండలం శ్యాంపురంలోని తెలుగుదేశం పార్టీ క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే అభిమానులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి అధికారులు, నియోజకవర్గ ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, 2025 సంవత్సరంలో రాజాం నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా సంక్షేమం మరియు అభివ ృద్ధి కార్యక్రమాలు అమలయ్యాయని తెలిపారు. అలాగే 2026 సంవత్సరంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో నియోజకవర్గ అభివ ృద్ధికి మరింత క ృషి చేస్తానని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా జీవిస్తున్నారని, రాష్ట్రంలో స్వర?యుగం నడుస్తోందని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాయని స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్రానికి దేశ విదేశాల నుంచి పెట్టుబడులు భారీగా వస్తున్నాయని, దీని ద్వారా యువతకు విస్త ృత ఉపాధి అవకాశాలు కలగనున్నాయని ఎమ్మెల్యే తెలిపారు.

ఘనంగా నూతన సంవత్సరం వేడుకలు

విశాలాంధ్ర-రామభద్రపురం : మండలంలోని 22 గ్రామపంచాయతీలో గురువారం నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. అర్ధరాత్రి నుంచి మహిళలు ఇంటి ముగ్గులతో సందడి చేశారు. యువత ఒకరికి ఒకరు శర్వానీలలో 25 వ సంవత్సరం వీడ్కోలు పలుకుతూ 26వ సంవత్సరానికి మెసేజ్ల రూపంలో శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అలాగే ఎమ్మెల్యే బేబీ నాయక్ తెలుగు తమ్ముళ్లందరూ బొబ్బిలి కోటకు వెళ్లి పుష్ప గుచ్చాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే వైకాపా పార్టీకి చెందిన నాయకులు కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే సంపంగి వెంకట చిన్నప్పల నాయుడుకు పుష్పగుచ్ఛంలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. మండల కేంద్రంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణకు పార్టీకి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు అధికారులు ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలియజేశారు. వైకాపా కార్యాలయంలో ఎంపీపీ లక్ష్మణరావుకు సర్పంచులు ఎంపీటీసీలు అధికారులు నాయకులు ప్రజలుపుష్ప గుచ్ఛములతో శుభాకాంక్షలు. ఎంఈఓ తిరుమల ప్రసాద్ కు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ఎంఈఓ కార్యాలయంలో శుభాకాంక్షలు తెలియజేశారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

మంత్రికి, జిల్లా న్యాయమూర్తికి శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్

కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలిపిన అధికారులు

విశాలాంధ్ర-విజయనగరం: ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. రాష్ట్ర చిన్నసూక్ష్మ మధ్యతరహా పరిశ్రమలు, పేదరిక నిర్మూలన, ఎన్నారై సాధికారతా సంబంధాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు పోటెత్తారు. స్థానిక అయ్యన్నపేట జంక్షన్ సమీపంలోని కల్యాణమండపంలో జరిగిన ఈ వేడుకల్లో మంత్రి శ్రీనివాస్ కేక్ కట్‌చేసి, అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు. మంత్రి సూచనలు మేరకు అందరూ మంత్రికి పుస్తకాలు, పెన్నులు, పూల మొక్కలతో ఆదర్శంగా శుభాకాంక్షలు చెప్పారు. జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌కు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.బబితకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి కి పలువురు అధికారులు, వివిధ శాఖల ఉద్యోగులు, సిబ్బంది కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో శుభాకాంక్షలు తెలిపారు. పైడితల్లి అమ్మవారి ఆయల పూజారులు ముందుగా కలెక్టర్‌కు ఆశీర్వచనం అందజేశారు. అనంతరం డిఆర్‌ఓ ఇ.మురళి, ఇతర శాఖల అధికారులు పుస్తకాలు, పెన్నులను అందజేసి విభిన్నంగా జిల్లా కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

ఇంటింటికి సురక్షితమైన నీరు

విశాలాంధ్ర -బాడంగి: మండలం అకులకట్టలో ఇంటింటికీ సురక్షితమైన నీరు: జల్ జీవన్ మిషన్ కుళాయిలను సర్పంచ్ ఉయ్యాల సత్యనారాయణ మాజీ సర్పంచ్ రావిపల్లి సింహాచలం నాయుడులు ప్రారంభించారు. గ్రామ అభివ ృద్ధిలో ఐక్యత: అకులకట్టలో 'హర్ ఘర్ జల్' లక్ష్యం దిశగా మరో అడుగు పడిందని వారు అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని వారున్నారు. మహిళలు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ఇంటింటికి కుళాయిలను ఏర్పాటు చేయడం జరిగిందని వారు తెలిపారు. తమ గ్రామానికి ఈ పథకం ద్వారా నిధులు మజూరు చేసిన అధికారులకు ప్రజాప్రతినిధులకు గ్రామం తరపున ధన్యవాదాలు తెలుపుతున్నామని వారు పేర్కొన్నారు,

. రీసర్వే జరిగిన గ్రామాలకు పట్టాదారు పాస్‌పుస్తకాలు పంపిణీ

తహసిల్దార్ జె. రాములమ్మ వెల్లడి

విశాలాంధ్ర -వేపాడ :మండలంలోని ఇప్పటివరకు రీసర్వే పూర్తైన రెవెన్యూ గ్రామాలలో జనవరి 2 నుంచి గ్రామ సభల ద్వారా పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ చేపడుతున్నట్లు తహసిల్దార్ జె. రాములమ్మ తెలిపారు.ఈ రీసర్వే గ్రామాలలోని సంబంధిత రైతుల వద్ద నుంచి పాత పట్టాదారు పాస్‌పుస్తకాలను తిరిగి తీసుకొని, కొత్త పట్టా పాస్‌పుస్తకాలను పంపిణీ చేస్తామని ఆమె స్పష్టం చేశారు.ఈ మేరకు గ్రామ సభల షెడ్యూల్‌ను ఆమె ప్రకటించారు.జనవరి 2న జమ్మా దేవిపేట గ్రామంలో 78 మంది రైతులకు,జనవరి 3న బి.టి.కె. రాజపురం గ్రామంలో 62 మంది రైతులకు,జనవరి 5న నీలకంటరాజపురం గ్రామంలో 176 మంది రైతులకు,జనవరి 6న రాయుడుపేట గ్రామంలో 143 మంది రైతులకు,జనవరి 7న బానధి గ్రామంలో 334 మంది రైతులకు,జనవరి 8న చామలాపల్లి గ్రామంలో 341 మంది రైతులకు పట్టాదారు.పాస్‌పుస్తకాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.సంబంధిత గ్రామాలలో ఉదయం 10 గంటల నుంచి గ్రామ సభలు నిర్వహించి, అర్హులైన పట్టాదారులకు నూతన పట్టా పాస్‌పుస్తకాలు అందజేస్తామని తహసిల్దార్ జె. రాములమ్మ పేర్కొన్నారు.రైతులు అవసరమైన పత్రాలతో హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

జడ్పీటీసీ వలిరెడ్డి నివాసం లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర-చీపురుపల్లి : కొత్త సవంత్సరం కు స్వాగతం పలుకుతూ 2026 నూతన సవంత్సర వేడుకలు చీపురుపల్లి జడ్పీటీసీ వలిరెడ్డి శ్రీను వాసనాయుడు, శిరీష నివాసం లో ఘనంగా జరిగాయి ప్రజా ప్రతినిధులు, నాయుకులు, కార్యకర్తలు,అభిమానులు, అధికారులు, ప్రజలు జడ్పీటీసీ నివాసం చేరుకొని జడ్పీటీసీ దంపతులకు నూతన సవంత్సర శుభాకాంక్షలు తెలియజేసారు అభిమానులు ,యుత్ సభ్యులు వలిరెడ్డి దంపతులకు గజమాలవేసి కేక్ కట్ చేయించి తమ అభిమానం తెలియజేసి నూతన సవత్సరం శుభాకాంక్షలు తెలియజేసారు... మాజీ ఎంపీ బెల్లం చంద్రశేఖర్ నివాసం వద్ద తన అభిమానులు కార్యకర్తలు శ్రేయోభిలాషులు మిత్రుడు అధిక సంఖ్యలో పాల్గొని బెల్లాన దంపతులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.. అభిమానులు బెల్లాన్ని దంపతులను గజమాలతో సత్కరించారు.. అదేవిధంగా. చీపురుపల్లి మాజీ సర్పంచ్ మీసాల సరోజిని మాజీ జడ్పిటిసి మీసాలు వరహాల నాయుడు దంపతులను అభిమానులు ద ృశ్యాలు సత్కరించి గజమాలతో సన్మానించారు... ఎంపీపీ ఇప్పిలి వెంకట నరసమ్మ. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఇప్పిలి అనంతం దంపతులను తన నివాసం వద్ద అభిమానులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.. అలాగే. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు రౌతు కామనాయుడు. మాజీ ఎమ్మెల్యే గద్దె బాబురావు. యువ నేత గద్దె అనురాగ చౌదరి లను తన అభిమానులు అధిక మొత్తంలో పాల్గొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు.

నూతన సంవత్సర వేడుకలలోఎమ్మెల్యే బేబీనాయన

మాజీ మంత్రిసుజయ్ కృష్ణరంగారావు

విశాలాంధ్ర - బొబ్బిలి : నూతన సంవత్సరం సందర్భంగా మాజీ మంత్రి, ఏపీ అటవీశాఖ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఆర్.వీ.ఎస్.కె.రంగారావు (సుజయ్ నాయన) ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కె.కె. రంగారావు (బేబీ నాయన) లుబొబ్బిలి కోటలో ప్రజలకు అందుబాటులో ఉండి, వచ్చిన ప్రతిఒక్కరినీ ఆప్యాయంగా పలకరించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.. బొబ్బిలి నియోజకవర్గమే కాకుండా, పక్క నియోజకవర్గాల నుంచి కూడా రాజుల అభిమానులు పెద్దయెత్తున కోటకు వచ్చి ఇద్దరు అన్నదమ్ములకు ఘనంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.కోటకు వచ్చిన ప్రజలకు టిఫిన్లు, స్నాక్స్ ఏర్పాటు చేశారు.. మధ్యాహ్నం సుమారు గం?02:00 వరకు ఎంతో ఓపికగా ఇద్దరు అన్నదమ్ములు స్టేజ్ పైన ప్రజలకు అందుబాటులో ఉన్నారు.. కోటకు వచ్చిన ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా డీఎస్పీ భవ్య రెడ్డి ఆధ్వర్యంలో పట్టణ సీఐ సతీష్ కుమార్ , ఎస్ఐ రమేష్ లు తమ ఆట పాటతో వచ్చినవారిని అలుపెరగకుండా అలరించిన రామ్ ప్రసాద్ టీమ్ ను, ఆహార ఏర్పాట్లు చేసిన టీమ్ ని ఎమ్మెల్యే బేబీనాయన ప్రత్యేకంగా అభినందించారు. ముందుగా రెవిన్యూ డివిజనల్ అధికారి రామ్మోహన్ రావు తహశీల్దార్ ఎం శ్రీను, మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి, మున్సిపల్ చైర్మన్ శరత్ బాబు, పట్టణ టిడిపి అధ్యక్షులు గెంబలి శ్రీనివాసరావు, మాజీ ఏఎంసీ చైర్మన్ పువ్వుల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

విశాలాంధ్ర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్ రాం సుందర్‌రెడ్డి, ఎస్పీ దామోదర్

విశాలాంధ్ర-విజయనగరం : విశాలాంధ్ర రూపొందించిన ప్రత్యేక క్యాలెండర్‌ను జిల్లా కలెక్టర్ ఎం. రాంసుందర్‌రెడ్డి, జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్, తమ కార్యాలయంలో గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగాకలెక్టర్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో విశాలాంధ్ర విజయనగరం స్టాఫ్ రిపోర్టర్ ఎన్. సన్యాసిరావు, టౌన్ ఇన్‌ఛార్జి ఎన్.ప్రతాప్‌కుమార్‌తో పాటు పట్టణ, మండల విలేకరులు పాల్గొన్నారు.

వాసవి మహిళలు సమాజ సేవలో ముందుండాలి

సంఘ అధ్యక్షురాలు కోటిరత్నం...

విశాలాంధ్ర- శృంగవరపు కోట (రూరల్): సమాజ సేవలో ఆర్యవైశ్య మహిళలు ముందుం డాలని బొడ్డవర వాసవి మహిళా సంఘం అధ్యక్షురాలు పూసర్ల కోటిరత్నం అన్నారు. గురువారం స్థానిక లక్ష్మీ గణపతి ఆలయంలో కొత్త సంవత్సరం వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి మాత అమ్మవారికి పూజలు చేశారు. త్వరలో జరగబోయే నూతన సంఘ నియామకం అదేవిధంగా వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం వంటి అంశాలపై చర్చించారు. చిన్నారుల ఆధ్వర్యంలో కేకు కత్తిరించి పంచిపెట్టారు

జనవరి 17న "స్వచ్ఛరథం" పథకం ప్రారంభం

కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి

విశాలాంధ్ర-విజయనగరం: రాష్ట్ర గ్రామీణ ప్రాంతాలలో పొడి చెత్త మరియు ప్లాస్టిక్ వ్యర్థాల సమర్థ నిర్వహణ లక్ష్యంగా "స్వచ్ఛ రథం" పథకాన్ని జనవరి 17వ తేదీన జిల్లా వ్యాప్తంగా ప్రారంభించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర పంచాయతీ రాజ్ &గ్రామీణ అభివ ృద్ధి కమిషనర్ మార్గదర్శకాలు జారీ చేసినట్లు తెలిపారు. గ్రామాలలో ఉత్పత్తి అయ్యే పొడి చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాల సేకరణ కోసం ప్రత్యేకంగా రూపొందించిన స్వఛ్ రథం, వస్తు మార్పిడి (Barter) విధానంలో పనిచేస్తూ, ప్రజలు ఇచ్చే పొడి చెత్తకు బదులుగా నిత్యావసర సరుకులు అందిస్తుందని కలెక్టర్ వివరించారు. ఈ పథకం ద్వారా గ ృహాల్లో చెత్తను తడి, పొడి చెత్తగా వేరు చేసే అలవాటు పెంపొందడంతో పాటు గ్రామీణ పారిశుధ్యం, పర్యావరణ నాణ్యత మెరుగుపడుతుందన్నారు. విజయనగరం జిల్లాలోని 27 మండలాలకు ఒక్కో స్వఛ్ రథం చొప్పున నెలవారీ అద్దె విధానంలో ఆపరేటర్లను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టంలో ఉపయోగించిన వాహనాలకు నెలకు రూ.20,000/- నుండి రూ.25,000/- వరకు అద్దె చెల్లించబడుతుందని, ఈ పథకం ఖర్చులు 15వ ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్స్ (శానిటేషన్ కంపోనెంట్) నుండి భరించబడతాయని పేర్కొన్నారు. ఈ పథకంలో పాల్గొనదలచిన ఔత్సాహికులు తమ దరఖాస్తులను జిల్లా పంచాయితీ అధికారి, విజయనగరం వారికి 07-01-2026 లోపు సమర్పించాలని జిల్లా కలెక్టర్ కోరారు. అందిన దరఖాస్తులను జిల్లా స్థాయి కమిటీ పరిశీలించి అర్హులైన ఆపరేటర్లను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.

మహనీయుల జీవితాలు ఆదర్శనీయం

ఎంఈఓ యం. బూసి నాయుడు

విశాలాంధ్ర-చీపురుపల్లి :మహనీయుల జీవితాలు ఎంతో ఆదర్శనీయమని,మహనీయుల జీవిత చరిత్ర గురించి తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని చీపురుపల్లి మండల ఎడ్యుకేషనల్ ఆఫీసర్ (ఎంఈఓ) యం.బూసి నాయుడు అన్నారు. జనవరి 3న జరిగే సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా గురువారం చీపురుపల్లి బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలల్లో సావిత్రిబాయి పూలే ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి షిణగం శివాజీ ఆధ్వర్యంలో (స్కెక్ట్) సావిత్రి భాయి పూలే జీవిత చరిత్రపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంఈఓ యం బూసి నాయుడు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే నిరక్షరాస్యురాలైన తన భార్య సావిత్రిబాయి పూలేకు విద్యాబుద్దులు నేర్పించి ఒక మహిళ ఉపాధ్యాయురాలుగా తయారు చేశారని తెలిపారు. భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయునిగా గుర్తింపు పొందిన సావిత్రి భాయి పూలే ఆనాటి సమాజంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొని భర్త అడుగుజాడల్లో నడుస్తూ ఎంతోమంది మహిళలను విద్యావంతులుగా తీర్చిదిద్దారని పేర్కొన్నారు.జనవిజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి మిరియాల కృష్ణారావు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే దంపతులు సంఘసంస్కర్తలుగా ఎన్నో సామాజిక చైతన్య కార్యక్రమాలు చేసినట్లు చెప్పారు.సమాజం నుంచి ఎన్నో అవమానాలు ఎదురైనప్పటికీ పూలే దంపతులు వెనకడుగు వేయకుండా ముందుకు సాగడం వల్ల శతాబ్దాలు గడిచిన నేటికి వారి సేవలను ప్రజలు గుర్తించుకుంటున్నారన్నారు.వీరి జీవిత చరిత్ర గురించి నేటి తరాల వారికి తెలియజేయాలని ఉద్దేశంతో వ్యాసరచన,వక్త ృత్వ పోటీలను నిర్వహించడం జరిగిందని, ఇందులో విజేతలుగా నిలిచిన వారికి ఈనెల 3న సావిత్రిబాయి పూలే జయంతి రోజున బహుమతులను అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, డి ఉమామహేశ్వరి, షేక్ రెహనా బేగం, ఉపాధ్యాయులు రమాదేవి, ఉషారాణి, ప్రమీల,అనురాధ, దేవి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర-విజయనగరం : జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. సహాయ సంచాలకులు పి.గోవిందరాజులు కేక్ కట్ చేసి, శుభాకాంక్షలు తెలిపారు. కార్యాలయ అధికారులు, సిబ్బంది కారులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర విజయనగరం
పేజి : 2
శుక్రవారం01 ,జనవరి 2026

వివేకానంద జయంతి వేడుకలు

విశాలాంధ్ర- విజయనగరం టౌన్: విద్యార్థులు క్రమశిక్షణ, అంకితభావంతో చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని విజయనగరం పట్నానికి చెందిన సాయి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఎండి డాక్టర్ ఎ.శ్రీరామ్మూర్తి విజ్ఞప్తి చేశారు. బుధవారం ఆస్పత్రిలో నిర్వహించిన వివేకానంద జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని టెన్త్, ఇంటర్మీడియట్ లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లు, హెల్త్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివేకానంద జయంతి వేడుకలను పురస్కరించుకొని ప్రతి ఏడాది విద్యార్థులకు తమ ఆసుపత్రి తరఫున ఉపకార వేతనాలను అందజేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులు వచ్చిన అవకాశాలు సద్వినియోగం చేసుకొని పట్టుదలతో చదివి లక్ష్యాలను సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీరామ్ మూర్తి సతీమణి లక్ష్మి , డాక్టర్ సుధా మాధురి, ఆసుపత్రి సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

అధునాతన కాస్మోటిక్ చికిత్సలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర- విజయనగరంటౌన్: మారుతున్న కాలానికి అనుగుణంగా వైద్య రంగంలో వస్తున్న అధునాతన మార్పులను, కాస్మోటిక్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సూచించారు. నగరంలోనిసిబిఎస్‌సి కాలనీ, ఆర్ అండ్ బి జంక్షన్ దగ్గర గల అమూల్య స్కిన్ కేర్ క్లీనిక్ లో నూతనంగా అడ్వాన్స్ లేజర్, ఎంఆర్ఎఫ్ మిషిన్స్ ను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నేటి కాలంలో చర్మ సంరక్షణ అనేది కేవలం అందానికి మాత్రమే పరిమితం కాదని, అది ఆత్మవిశ్వాసానికి చిహ్నమని పేర్కొన్నారు. అమూల్య స్కిన్‌కేర్ వంటి సంస్థలు అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన 'మైక్రో నీడ్లింగ్ ఆర్ఎఫ్, ఆర్ఎఫ్ మ్యాట్రిక్స్' వంటి సేవలను స్థానికంగా అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని కొనియాడారు. అమూల్య స్కిన్ కేర్ క్లీనిక్ ఎండీ డాక్టర్ చండీ ప్రియ మాట్లాడుతూ.. తమ క్లినిక్‌లో మొటిమల మచ్చలు, గాయాల గుర్తులు, స్ట్రెచ్ మార్క్స్ తొలగింపునకు ప్రత్యేక చికిత్సలు ఉన్నాయని తెలిపారు. ముఖ సౌందర్యం కోసం ఫేషియల్ కాంటౌరింగ్, స్కిన్ లిఫ్టింగ్, టాటూ రిమూవల్ వంటి సేవలతో పాటు మహిళల కోసం ప్రత్యేకంగా 'వజైనల్ రిజువనేషన్' వంటి అత్యాధునిక వైద్య సదుపాయాలు కల్పిస్తున్నట్లు వివరించారు. దిగువ, మధ్యతరగతి కుటుంబాలకు అందుబాటులోనే ఇక్కడ చికిత్సలు అందుబాటులో ఉంటాయన్నారు. కార్యక్రమంలో ఎస్కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి, మాజీ ఎంఎల్సి రఘువర్మ,టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి రామ్ ప్రసాద్, ఐఎంఏ ప్రతినిధులు డాక్టర్ జేసీ నాయుడు, వీఎస్ ప్రసాద్, అశోక్, ఎల్ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

కంట్రీ కిచెన్‌లో నూతన సంవత్సర వేడుకలు

ఉత్సాహంగా పాల్గొన్న యువకులు

విశాలాంధ్ర-పూసపాటిరేగ: మండలంలోని చోడమ్మ అగ్రహారం జాతీయ రహదారి సమీపంలో ఉన్న కంట్రీ కిచెన్ హొటల్‌లో నూతన సంవత్సర వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో యువకులు ఉత్సాహంగా పాల్గొని కేక్ కట్ చేసి పరస్పరం పంచుకొని నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేసుకున్నారు. అనంతరం హొటల్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో యువకులకు బిర్యానీ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పి. శ్రీనివాసు, సిహెచ్. గౌతమ్, గొర్ల సత్యం, బొట్ట కుమారు, బి. గౌరీ నాయుడు, వెంకీ, పి. గోవిందు, సాల్మూరు ప్రసాద్, సతీషు తదితర యువకులు పాల్గొన్నారు.

రాజకీయ నేతలు ఇళ్లల్లో సందడే సందడి

విశాలాంధ్ర -వంగర: మండలంలో నూతన ఆంగ్ల సంవత్సరాన్ని పురస్కరించుకొని వలురాజకీయ నేతల ఇల్లు. సందడి వాతావరణ కనిపించాయి.మండలంలో వంగర ఎంపీపీ ఉత్తరవెల్లి సురేష్ ముఖర్జీ నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేస్తూ ప్రజలకు అధికారులకు అనధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే వంగర మాజీ జెడ్పిటిసి ఎంపీపీ విజయనగరం పార్లమెంటరీ ఉపాధ్యక్షులు బొత్స వాసుదేవరావు నాయుడు నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఆయన ముందుగా కేక్ కట్ చేస్తూ ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు రాజాంఎఎంసి వైస్ చైర్మన్ లచ్చుభుక్త ధనలక్ష్మి కృష్ణమూర్తి అరసాడ తనఇంటి వద్ద నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. 2026 సంవత్సరం ప్రతి ఒక్క కుటుంబం ఆయురారోగ్యాలతో ఉండాలని. వారు. కోరుకుంటూ నూతన సంవత్సర శు భాకాంక్షలు ప్రజలకు తెలుపుతూ కేక్ కట్ చేశారు.

అభివృద్ధికి అందరూ కృషి చెయ్యాలి. భీశెట్టి

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర - విజయనగరం రూరల్ : విజయనగరం జిల్లా అభివృద్ధికి పార్టీలు,ప్రజా సంఘాలు రాజకీయాలకి అతీతంగా పని చెయ్యాలని లోక్ సత్తా రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి కోరారు, జనవరి ఒకటి నూతన సంవత్సర వేడుకలు సందర్భంగా లోక్ సత్తా నాయకులు,ప్రజా సంఘాల ప్రతినిధులు భీశెట్టి ని అభినందించారు ఈ సందర్భంగా భీశెట్టి మాట్లాడుతూ జిల్లాలో యువత కు ఉపాధి అవకాశాలు పెరిగేలా,రైతులకు గిట్టుబాటు ధరలు వచ్చేలా,కొత్త పరిశ్రమలు వచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం పై వత్తిడి తేవలసిన అవసరం ఉందని, జిల్లా కి ప్రభుత్వ వైద్య కళాశాల సాధనలో లోక్ సత్తా ప్రధాన భూమిక పోసించిందని, రాష్ట్రంలో ఎవరు అధికారంలో ఉన్నా ప్రజా సమస్యల పరిస్కారం కోసం నిరంతరం ప్రజలతో కలిసి పనిచేస్తుంది ఒక్క లోక్ సత్తా మాత్రమేనని అన్నారు,త్వరలో ప్రారంభమయ్యే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం లో విజయనగరం జిల్లా యువత ఉపాధికి తొలి ప్రాధాన్యత ఇస్తూ,శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాల యువత కి కూడా ఉపాధి అవకాశాలు ఇవ్వాలని భీశెట్టి కోరారు,త్వరలోనే జిల్లా వ్యాప్తంగా అందరు ఎమ్మెల్యేలను కలిసి వినతిపత్రం అందచేస్తామని అన్నారు,ఈ కార్యక్రమంలో లోక్ సత్తా విజయనగరం నియోజకవర్గ అధ్యక్షుడు అల్లంశెట్టి నాగభూషణం, నగర అధ్యక్షుడు తాత్రాజు రాజారావు,బోర రమేష్,పాలుపార్టీ అప్పారావు,పతివాడ చంద్ర రావు,భీంపల్లి భాస్కర్, యాగాటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కౌముది గ్లోబల్ స్కూల్లో న్యూ ఇయర్ సెలబ్రేషన్స్

విశాలాంధ్ర -శృంగవరపుకోట: పట్టణంలో వున్న కౌముది గ్లోబల్ స్కూల్ లో విద్యార్థుల తల్లిదండ్రుల కోసం నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని రంగోలి పోటీతో పాటు న్యూ ఇయర్ సెలబ్రేషన్స్‌ను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి చీఫ్ గెస్ట్‌గా మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న హాజరై ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి, తల్లిదండ్రులు, విద్యార్థులు మరియు పాఠశాల సిబ్బందికి ముందుగా నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు ఎంతో ఉత్సాహంగా, క్రీడాస్ఫూర్తితో పాల్గొని తమ సృజనాత్మకతను రంగోలీల రూపంలో ప్రదర్శించారు. పోటీలో ప్రతిభ చూపిన విజేతలకు బహుమతులు అందజేసారు. పాల్గొన్న ప్రతి తల్లిదండ్రికి యాజమాన్యం ప్రత్యేక అభినందనలు తెలియజేసారుఅనంతరం కేక్ కట్టింగ్ కార్యక్రమం నిర్వహించి, అందరితో కలిసి నూతన సంవత్సరాన్ని హర్షాతిరేకాలతో ఆహ్వానించారు. ఈ వేడుకలు పాఠశాల తల్లిదండ్రుల మధ్య సానుకూల సంబంధాలను మరింత బలపరిచాయని యాజమాన్యం పేర్కొంది.కొత్త సంవత్సరం అందరికీ ఆనందం, ఆరోగ్యం, శాంతి మరియు విజయాలను తీసుకురావాలని ఆకాంక్షిస్తూ నూతన సంవత్సరాన్ని ప్రారంభించాలని సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్కూల్ సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తెలుగుదేశం పార్టీ నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర- గరివిడి: గరివిడి పట్టణంలో తెలుగుదేశం పార్టీ నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కళా వెంకట్రావు , రామ్ మల్లిక్ నాయుడు ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు, ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితాల్లో సంతోషం, శాంతి, అభివృద్ధిని తీసుకురావాలని ఆకాంక్షించారు. తెలుగుదేశం పార్టీ ప్రజల సంక్షేమం కోసం ఎప్పుడూ అంకితభావంతో పనిచేస్తుందని పేర్కొన్నారు.ఈ వేడుకలకు గరివిడి సహా పరిసర నాలుగు మండలాల నుంచి భారీ స్థాయిలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా సాగింది.

అనాధాశ్రమంలో రగ్గులు పంపిణీ

విశాలాంధ్ర-బొండపల్లి: మండలంలోని ఒంపల్లి గ్రామ సమీపంలో గల శాంతినివాస్ అనాధాశ్రమంలో రగ్గులు,స్టేషనరీ ఐటమ్స్,స్నాక్స్ ఐటమ్స్ పంపిణీ చేశారు.గురువారం సహాయ స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం సందర్భంగాఈ కార్యక్రమం నిర్వహించారు.ఆశ్రమంలోని పిల్లలతో కేక్ కోయించి నూతన సంవత్సరం వేడుకలు జరిపారు.పిల్లలు చదువుకోవడం కోసం ఇవి దోహదపడతాయని ఫౌండేషన్ అధ్యక్ష కార్యదర్శులు సాయి కుమార్,రేవంత్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ గౌరవ అధ్యక్షురాలు రమ్య సభ్యులు శ్యామ్,సుధా రాణి, జులేఖ బేగం పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర-గరివిడి: వైసీపీ కార్యాలయంలో 2026 నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రతి గ్రామం నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని బొత్స అనూషకు శుభాకాంక్షలు తెలిపారు.సందర్భంగా బొత్స అనూష కేక్ కటింగ్ చేసి పార్టీ శ్రేణులతో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు పంచుకున్నారు.కార్యక్రమంలో కేవీ సూర్యనారాయణ రాజు , మాజీ డీసీఎంఎస్ చైర్మన్ సిరువూరు రమణరాజు , నాలుగు మండలాల ఎంపీపీలు, జడ్పీటీసీలు, వైస్ ఎంపీపీలు, మండల పార్టీ అధ్యక్షులు, అనుబంధ కమిటీ నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేతలుకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన అధికారులు

విశాలాంధ్ర-మెరకముడిదాం: నూతన సంవత్సరం సందర్భంగా మండల తెలుగుదేశం, వైసీపీ పార్టీ నాయకులు అయిన తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు తాడ్డి సన్యాసినాయుడు, బైరీపురం ఏఎంసీ చైర్మన్ తాడ్డి చంద్రశేఖర్, మాజీ ఎంపీటీసీ సత్తారు జగన్మోహన్ రావుకు మండల అధికారులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జీవితాంత కాలం ఆరోగ్యంగా వుండాలని, మరిన్ని పదవులు అలంకరించాలని నాయకులును ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జీ సుధాకర్, ఈఓపీఆర్డీ చందక శ్రీరాములు నాయుడు, ఏఓ సుధాకర్ పట్నాయక్,,గర్భాంమేజర్ పంచాయతీ ఈఓ విశ్వనాదం,సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.